ప్రజాశక్తి

ఆదివారం 3 డిసెంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ధాన్యాన్ని రక్షించుకునేందుకు పరదాలు కప్పిన రైతులు

అప్రమత్తం

- అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ల ఆదేశం
- కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు
- సెలవులు రద్దు
- ముందస్తు చర్యల్లో అధికార యంత్రాంగం
- రక్షిణ కేంద్రాల్లో ఆహారం, మంచినీటికి చర్యలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ : మియాచౌంగ్ తుపాను హెచ్చరిక నేపథ్యంలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు తుపాను ప్రభావం ఉంటుందని ప్రకటించిన నేపథ్యంలో అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు ఆదేశించారు. 24 గంటలు విధులు నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విజయవాడ, మచిలీపట్నంలోని కలెక్టరేట్లలో 0866- 2575833, 08672-252572 నెంబర్లతో కమాండ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లొదని హెచ్చరికలు జారీ చేశారు. తుపాను రక్షిత కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, ఫ్యూయల్ సిద్ధంగా ఉంచారు. ఈదురు గాలులకు భారీ చెట్లు కూలడం, విద్యుత్, కమ్యూనికేషన్, రవాణా వ్యవస్థలకు తీవ్ర విఘాతం కలగడంతోపాటు తాగునీటి చెరువులు, కాల్వలకు గండ్లు పడే (మిగతా 6లో)

జల్లులు ప్రారంభం ● ఒడ్డుకు చేరుకున్న బోట్లు ● బీచ్‌లు మూసివేత ● ఆఫ్‌లైన్లోనూ ధాన్యం సేకరణ ● పరదాల కోసం రైతులు పరుగులు ● ఒక్కరోజులో 6 వేల టన్నుల ధాన్యం తరలింపు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన మియాచింగ్ తుపాను ప్రభావంతో శనివారం ఉదయం నుంచి ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో వాతావరణ పరిస్థితులు మారిపోయాయి. ఆకాశం మేఘావృతమైంది. సముద్ర తీర ప్రాంత మండలాల్లో ఈదురుగాలు ప్రారంభమయ్యాయి. శనివారం మధ్యాహ్నం, రాత్రి ఎనిమిది గంటల సమయంలో జల్లులు జల్లులుగా వర్షం కురిసింది. దీంతో రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. నెల్లూరు-మచిలీపట్నం మధ్య తుపాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ చేసిన తీవ్ర హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ వైపరీత్యాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధమైంది. ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. మత్స్యశాఖ అధికారుల హెచ్చరికలతో మచిలీపట్నం, (మిగతా 6లో)

ఉంగుటూరు ధాన్యాన్ని బస్తాలకు ఎత్తుతున్న రైతులు

ఉంగుటూరులో కోత కోసిన వరి పంట

సముద్ర తీరానికి చేరుకున్న బోట్లు

శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : వైసిపి పాలనలో గౌరవంగా అంత్యక్రియలకు అవకాశం లేని దుస్థితి నెలకొందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. విజయవాడ నగర పాలక సంస్థ శ్మశాన వాటికల అభివృద్ధిని గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అజిత్ సింగ్ నగర్ డిస్నీల్యాండ్ వద్ద ఉన్న శ్మశాన వాటికలను శనివారం సిపిఎం నేతలు పరిశీలించారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితమే ఈ హిందూ శ్మశాన వాటికలో కట్టడాలు కూలిపోయి, దెబ్బతిన్నాయన్నారు. దీంతో అప్పటి నుండి వర్షాలు, ఎండల్లో దహన సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. గత ఏడాది అక్టోబర్లో బాపట్ల బీచ్‌లో మృతిచెందిన విద్యార్థుల దహన సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందని, చితి ఆరిపోయిన పరిస్థితి కూడా తలెత్తిందని గుర్తుచేశారు. దీంతో సిపిఎం ఆందోళన చేపట్టిందన్నారు. అప్పట్లో ప్రజాప్రతినిధుల వత్తిడితో సిపిఎం నేతలపై పోలీసులు అక్రమంగా కేసులు కూడా పెట్టారని గుర్తుచేశారు. ఎట్టకేలకు ఆందోళన ఫలించి శ్మశానవాటిక అభివృద్ధికి ప్రభుత్వం రూ.16 లక్షల కేటాయించిందన్నారు. దీంతో శ్మశాన వాటికలో దహన సంస్కారాల కట్టడాల నిర్మాణం ప్రారంభమైందన్నారు. పనులు నత్తనడకన సాగాయని, బిల్లులు చెల్లించకపోవడంతో నెల రోజులుగా మళ్లీ పనులు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రజల బాధలను రాష్ట్ర ప్రభుత్వం, నగరపాలక సంస్థ పట్టించుకోలేదన్నారు. ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడుగా ఉన్న సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు కనీస శ్రద్ధ వహించటం లేదన్నారు. శ్మశాన వాటిక అభివద్ధికి ఎటువంటి చర్యలూ తీసుకోవడంలేదన్నారు. తక్షణమే ఈ శ్మశానాన్ని అభివృద్ధి చేయకపోతే స్థానిక ప్రజలను కలుపుకొని మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నాయకులు కె.దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, పీర్ సాహెబ్, నిజాముద్దీన్, శ్రీరామ్, అప్పన్న పాల్గొన్నారు.

అజిత్‌సింగ్‌నగర్‌లో హిందూ శ్మశాన వాటికను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు బాబూరావు, రమణారావు, దుర్గారావు

రేపు జిఎస్‌టి సేవా కేంద్రం ప్రారంభం

హాజరుకానున్న మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - విజయవాడ : బోగస్ జీఎస్టీ రిజిస్ట్రేషన్‌లకు అడ్డుకట్ట వేసి నిజమైన పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించేందుకు జీఎస్టీ సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు వాణిజ్య పన్నులు శాఖ విజయవాడ డివిజన్ జాయింట్ కమిషనర్ అభిసిక్త కిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్టీ సేవా కేంద్రం ద్వారా బయోమెట్రిక్ ఆధారిత రిజిస్ట్రేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్ జీఎస్టీ సేవా కేంద్రాన్ని అమలు చేసేందుకు జీఎస్టీ కమిషన్ ఆమోదించిందని తెలిపారు. జీఎస్టీ కేంద్రం ద్వారా హై రిస్క్ కేటగిరీగా నమోదైన రిజిస్ట్రేషన్ దరఖాస్తులను పరిశీలించి సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించిన అనంతరం రిజిస్ట్రేషన్ల మంజూరుకు సిపార్సు చేస్తామని తెలిపారు. తద్వారా బోగస్ రిజిస్ట్రేషన్లను ప్రారంభ దశలోనే నివారించేందుకు జీఎస్టీ సేవా కేంద్రం దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా విజయవాడలో ఏర్పాటు చేసిన జీఎస్టీ సేవా కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక శాసనసభ వ్యవహారాలు, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఈనెల 4వ తేదీన ప్రారంభిస్తారని తెలిపారు.

'ఆడుదాం ఆంధ్రా' స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

వార్త 6లో

ప్రభుత్వ భవనాల నిర్మాణంలో

పురోగతి శూన్యం

2022 నాటికి పూర్తి చేయాలని నిర్ణయం ● నేటికీ పూర్తి కానివైనం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

గ్రామ స్థాయిలో పరిపాలన అందించేందుకు ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల వ్యవస్థకు అవసరమైన భవనాలను నిర్మించడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. వాటికి అనుబంధంగా రైతులకు సేవలు అందించేందుకు అందుబాటులోకి తెచ్చిన రైతు భరోసా కేంద్రాలకు భవనాల నిర్మాణంలోనూ నిర్లక్షంగానే వ్యవహరిస్తోంది. గ్రామ స్థాయిలో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రూపొందించిన వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణాల విషయంలోనూ ఇదే విధంగా వ్యవహరిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. త్వరితగతిన వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడంలో తగినంత శ్రద్ధ కనబరచడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల్లో వీటి నిర్మాణం చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని నిర్ణయించారు. జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, తిరువూరు నియోజకవర్గాలకు కలిపి 268 గ్రామ సచివాలయాలు, 260 రైతు భరోసా కేంద్రాలు, 239 హెల్త్ క్లీనిక్‌లు మంజూరు చేశారు. గ్రామ సచివాలయాలకు రూ.104.70 కోట్లు, రైతు భరోసా కేంద్రాలకు రూ.56.60 కోట్లు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లకు రూ.41.82

కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. వీటిని 2022 ఆగస్టు నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ పనుల్లో పురోగతి ఉండటం లేదు. ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇప్పటి వరకు 76 రైతు భరోసా కేంద్రాలు, 138 వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు, మరో 152 గ్రామ సచివాలయాల నిర్మాణాలు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. తక్కిన 116 గ్రామ సచివాలయాలు, 184 రైతు భరోసా కేంద్రాలు, 101 క్లీనిక్‌ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. అయితే వీటిలో కొన్నింటికి ఇప్పటికీ స్థల సేకరణ పూర్తి కాలేదు. సుమారు 10 శాతం భవనాలకు ఈ సమస్య వెంటాడుతూనే ఉంది. మరో వైపు ఎన్టీఆర్ జిల్లా ఏర్పడిన తొలి నాళ్లల్లో జరిగిన డిఆర్‌సి సమావేశం నాటికి, నేటికీ పూర్తయిన నిర్మాణాల్లో పెద్దగా పురోగతి లేదు. ఒక హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలే కాస్తా ఎక్కువ చేపట్టారు. 19 మే 2022న

ప్రభుత్వ భవనాల నిర్మాణంలో (మిగతా 6లో)

తిరువూరులో ట్రాఫిక్ సమస్య జఠిలం

ప్రజాశక్తి-తిరువూరు: నియోజకవర్గ కేంద్రమైన తిరువూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకూ తీవ్రమవుతుంది. వివిధ పనుల నిమిత్తం, అవసరాల కోసం తిరువూరు నిత్యం వందలా ది మంది ప్రజలు, విద్యార్థులు, వివిధ వాహనదారులు వస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య ప్రయాణికులకు తలనొప్పిగా మా రింది. బోసుబొమ్మ ప్రధాన సెంటర్ నుండి వన్ వే ఉన్న ప్పటికీ పోలీసులు అక్కడ ఉండకపోవటం వలన లారీ లు, కారులు, బస్సులు, ఆటోలు సైతం వన్ వే పాటించకపోవడంతో మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య ఏర్ప డుతుందని ప్రజలు ఆరోపిస్తున్నా రు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ఉండటం, నిత్యం ప్రజలు, విద్యార్థులు తిరువూరు వస్తుండడంతో రోడ్డుపై వెళ్లే వాహనాలను రోడ్లకు ఇరువైపులా పార్కింగ్ చేస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పటణంలో ట్రాఫిక్ ఉదయం 8 గంటల నుండి 12 గంట ల వరకు, సాయత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు జఠిలంగా ఉంటుంది. ఆసమయంలో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాల్సిన పోలీసులు మచ్చుకైనా కనిపించటం లేదని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. బోసుబొమ్మ, జైభావి, చీరాల సెంటర్లలో ఉదయం, సాయత్రం సమయాల్లో కానిస్టేబుళ్లను నియమించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

రౌండ్‌టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఆపదలో ఉన్న వారికి రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అండగా ఉంటుందని జాతీయ కార్యదర్శి రచిత్ బన్సల్ తెలిపారు. విద్యను ప్రోత్సాహించే విధంగా పాఠశాలలో

తరగతులను కూడా నిర్మిస్తూ సేవా కార్యక్రమాలను విస్తతం చేస్తున్నామన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్షన్నర విలువ చేసే రోబోటిక్స్, ప్రాస్టాటిక్ లింబును రేగెళ్ళ అఖిల అనే అమ్మాయికి అందజేసే కార్యక్రమం సూర్యారావుపేటలోని హర్ష వ్యాక్యూలర్స్ హస్పిటల్ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా సంస్థ జాతీయ కార్యదర్శి రచిత్ బన్సల్ చేతుల మీదుగా అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రచిత్ బన్సల్ మాట్లాడుతూ విజయవాడ ముత్యాలంపాడుకు చెందిన రేగెళ్ళ అఖిల ఇంటర్ తరువాత ఉద్యోగ నిమిత్తం రైలులో వెళ్తూ ప్రమాదశావత్తు కిందపడి రెండు కాళ్ళు కోల్పోయిందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులను చూసి ఆమెకు అండగా నిలిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ ఈ రోబోటికి లింబు ద్వారా అఖిల సాదరణ జీవితాన్ని తిరిగి పొందుతుందన్నారు. రౌండ్ టేబులో ఇండియా ఏరియా సెక్రటరీ కౌశిక్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో లక్షన్నర విలువ చేసే పరికరాన్ని అందజేసామన్నారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ శాఖ చైర్మన్ కీరట్ సింగ్, కార్యదర్శి శ్రీకర్, లేడీస్ సర్కిల్ ఏరియా చైర్ పర్సన్ కాకుమాను శాంతి తదితరులు పాల్గొన్నారు.

బిసిసిఐ అండర్-16 క్రికెట్ పోటీలు

ఢిల్లీ, ఉత్తరాఖండ్ ఆధిక్యత

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: బిసిసిఐ అండర్-16 విజయ్ మర్చంట్ క్రికెట్ ట్రోఫీ త్రిడే మ్యాచ్‌లో భాగంగా రాజస్తాన్, జమ్ము అండ్ కాశ్మీర్ జట్ల మద్య జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 540 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. మూలపాడులోని ఎసిఎ క్రికెట్ గ్రౌండ్ నందు శనివారం రెండవరోజు మ్యాచ్ జరిగింది. ఈమ్యాచ్‌లో ఓవర్‌నైట్ స్కోరుతో 420 పరుగులు తొలిరోజు ఆట ఉండగా రెండవరోజు శనివారం 109.5 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 540 పరుగులు రాజస్తాన్ జట్టు చేసింది.జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రాజత్ భోగెల్ 347 బంతుల్లో 300 పరుగులు నాటౌట్‌గా నిలిచాడు. మరో మ్యాట్స్‌మెన్ కుశాగ్ర 62 బంతుల్లో 37 పరుగులు చేశారు. అనంతరం జమ్ము అండ్ కాశ్మీర్ జట్టు తొలి ఇన్నిసంగ్స్ 56.2 ఓవర్లలో పది వికెట్లు కోల్పోయి 188 పరుగులు మాత్రమే చేసింది. జట్టులోని మహ్మద్ జాద్ 92పరుగులు, ఎం.శర్మ 36 పరుగులు చేశారు. రాజస్తాన్ జట్టు బౌలర్లు భవ్య శర్మ మూడు వికెట్లు, ఇకాన్ష్ శర్మ మూడు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం జమ్ము అండ్ కాశ్మీర్ రెండవ రోజు ఆట ముగిసే నాటికి రెండవ ఇన్నింగ్స్ 9 ఓవర్లలో 8 పరుగులు చేసింది.

ఢిల్లీ-మహారాష్ట్ర జట్ల మద్య జరిగిన మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే నాటికి ఢిల్లీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 183 పరుగుల ఆధిక్యత సాధించింది. తొలిరోజు ఆటలో మహారాష్ట్ర జట్టు పది పరుగుల ఓవర్‌నైట్‌స్కోరు ఉండగా రెండవరోజు శనివారం మహారాష్ట్ర జట్టు తొలి ఇన్నింగ్స్ 47.4 ఓవర్లలో 183 పరుగులు మాత్రమే చేసింది. దీనితో ఢిల్లీ జట్టుకు ఆధిక్యత తొలి ఇన్నింగ్స్‌లో సాధించగా ఢిల్లీ రెంవ ఇన్నిసంగ్స్ 92 పరుగల వద్ద రెండవ రోజ ఆట ముగిసింది. మరో మ్యాచ్ ఉత్తరాఖండ్ - కర్ణాటక జట్ల మద్య జరిగిన మ్యాచ్‌లో ఉత్తరాఖండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 145 పరుగల ఆధిక్యత సాధించింది.

చంద్రబాబుకు స్వాగతం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు మాజీ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సతీమణి నారా భువనేశ్వరి శివానం ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు ఎంఎస్ బేగ్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

సమస్యలపై మంత్రికి మత్స్యకారుల వినతి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో శనివారం రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజుకు ఇబ్రహీంపట్నం బోట్స్ మెన్ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ ప్రయాణంలో భాగంగా ఆయన ఇబ్రహీంపట్నం మత్స్యకారులను కలిశారు. స్థానిక మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దాములూరు బోట్స్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతా వీరాంజనేయులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నానని, మత్స్యకారులకు ఎలాంటి సమస్య ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మత్స్యకార సంఘాల సభ్యులకు సూచించారు. మంత్రిని కలిసిన వారిలో వైసీపీ జిల్లా కార్యదర్శి పచ్చిగోళ్ల పండు, డొక్కాడి గణేష్, చింతా స్వామి తదితరులు ఉన్నారు.

భూముల రీ సర్వే పరిశీలన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న రీ సర్వే తీరుతెన్నులను జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ పరిశీలించారు. మండలంలోని తోట చర్ల , ముచ్చింతాల, గుమ్మడి దురు వెంకటాపురం, లింగ గూడెం గ్రామాలకు సంబంధించిన భూములు రీసర్వే కార్యక్రమం తహసీల్దార్ లక్ష్మి కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శనివారం జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ రీసర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించి రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, పూర్తి అయిన తరువాత రాళ్ళు వేయాలని, అలాగే కంప్యూటరైజేషన్ కూడా తొందరగా చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిబాబ, జిల్లా సర్వే అధికారి శ్రీనివాసరావు, ఆర్ఐ జనార్దన్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి-గంపలగూడెం: మండల పరిధిలో ఉన్న తోటమూల విద్యుత్ కేంద్ర ఆవరణలో జగనన్న కాలనీలకై సెంటున్నర చొప్పున 60 మంది లబ్ధిదారులకు అధికారులు పట్టాలతో సహా అన్ని హంగులు ఏర్పాటు చేశారు. కానీ అందులో ఇళ్ల నిర్మాణానికి కొందరు నాయకులు కావాలని అడ్డుపడుతున్నట్లు కలెక్టర్ డిల్లీరావుకు మొర పెట్టుకున్నారు. శనివారం పోలింగ్ కేంద్రాల తనిఖీల భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. ఈ సందర్భంలో దళిత మహిళలు స్థానిక నాయకుడు కొంగలు వినాయకరావు నేతత్వంలో కలెక్టర్‌కు వివరించారు. కావాలని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారనీ వాపోయారు. సాక్షాత్తు తహసిల్దార్ జి బాలకష్ణారెడ్డి నాలుగుసార్లు ఎంక్వైరీ చేసి, ఎటువంటి సమస్యలు లేవని తేల్చి చెప్పారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయాలను పరిశీలించి అవసరమైన అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు.

క్లీనింగ్ యంత్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణ పురపాలక సంఘానికి మంజూరైన మూడు మురుగు శుద్ధి వాహనాలను ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మురుగునీరు, చెత్త నిర్మూలనకు మురుగుశుద్ధి వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరాం తదితరులు పాల్గొన్నారు.

గాడిపర్తి కోటేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పాత్రికేయులు గాడిపర్తి రాజా, కాంట్రాక్టర్ గాడిపర్తి రామకృష్ణల తండ్రి గాడిపర్తి కోటేశ్వరరావు సంస్మరణ కార్యక్రమం హనుమంతుపాలెం గ్రామంలో శనివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తదితర పాల్గొని కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అనారోగ్యంతో రాజేశ్వరి మృతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి సిపిఎం శాఖ కార్యదర్శి చింతాల శివ సతీమణి చింతాల రాజేశ్వరి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించారు. కొండపల్లి రైల్వే స్టేషన్ సెంటర్ పాత బస్టాండ్ రోడ్డులోని నివాసంలో రాజేశ్వరి భౌతిక కాయాన్ని కొండపల్లి సిపిఎం నాయకులు, సానుభూతిపరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేశ్వరి మహిళా సంఘంలో చురుగ్గా పాల్గొన్నారని అన్నారు.

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: అజిత్ సింగ్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి కాంతి రాణా టాటా మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే పెరిగిన రద్దీ దృష్ట్యా, మరియు జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ పోలీస్ కమీషనర్లు విశాల్ గున్ని, అజిత వేజెండ్ల, మోకా సత్తిబాబు, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆహారం పంపిణీ

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులైన చిట్టేలు కోటేశ్వరరావు చిట్టేలు హరీష్ ఆధ్వర్యంలో ఆహార పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. చిట్టేలు అప్పారావు (లేటు), నిర్మల మనువడు చిట్టేలు రమేష్, సౌజన్య కుమారుడు అయాన్ అన్నప్రాసన వేడుక బయెర్షబా చర్చ్‌లో జరిగింది. ఈ సందర్భంగా మిగిలిన ఆహారాన్ని వృధా చేయకుండా, కుటుంబసభ్యులు అందరూ కలిసి ఫెర్రి కష్ణా నది ఒడ్డున గుడారాలలో నివసిస్తున్న పేద వలస ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చవల ఉదయభాస్కర్, మల్లీశ్వరి, శశి, తేజేష్, చెల్లు మల్లీశ్వరి, హర్షిత శ్రీ పాల్గొన్నారు.

పీపుల్స్ గోల్డెన్ బాండ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: మహిళా సాధికారత కోసం పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ తరపున రుణాలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ ఆలమండ ఎల్లారావు పేర్కొన్నారు. శనివారం మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పలు అంశాలకు సభ్యులు ఆమోదం తెలుపగా పీపుల్స్ గోల్డెన్ బాండ్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఎల్లారావు మాట్లాడుతూ తమ సొసైటీ తరపున ఇప్పటికే అనేకమంది రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు, విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు విద్యా రుణాలు కూడా అందజేశామని తెలియజేశారు. ముఖ్యంగా తమ సొసైటీ మహిళా సంక్షేమానికి ఎంతగానో పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. పీపుల్స్ గోల్డెన్ బాండ్ మహిళలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. త్వరలో మరిన్ని శాఖలు ఏర్పాటు చేసి ప్రజలకు రుణాలు అందించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న ఎల్లారావు

విమానాశ్రయ నిర్వాసితులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం విమానాశ్రయ నిర్వాసితులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో డాక్యుమెంట్ల పంపిణీ కార్యక్రమం ఎంపీపీ అనగాని రవి అధ్యక్షతన జరిగింది. అల్లాపురం, దావాజీ గూడెం, బుద్ధవరం గ్రామాలలో విమానాశ్రయ విస్తరణలో ఇళ్ళు, స్థలాలు కోల్పోయిన 423 మందికి గాను 410 మందికి ఒక్కొక్కరికి ఐదు సెంట్ల స్థలం రిజిస్ట్రేషన్ చేసి డాక్యుమెంట్లను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ.. గన్నవరంలో విమానాశ్రయ నిర్వాసితులకు 13 లక్షల విలువైన స్థలాన్ని రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అదేవిధంగా ఇళ్లు కట్టించి ఇవ్వడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద సేకరించిన స్థలాల్లో సిమెంట్ రోడ్లు వేయడంతో పాటు మంచినీటి సదుపాయం విద్యుత్ సదుపాయం కల్పించారని తెలిపారు. ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ.. పేదలకు ఏ కష్టం వచ్చినా ఎంఎల్ఏ అండగా నిరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, అల్లాపురం సర్పంచ్ దొక్కు వెంకన్న బాబు పాల్గొన్నారు.

పట్టాలు అందిస్తున్న నాయకులు

ఆటో కిందపడి బాలుడు మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి : చెత్త సేకరణ ఆటో కింద పడి చిన్నారి బాలుడు మృతి చెందిన సంఘటన చల్లపల్లి మండలం వక్కలగడ్డ బీసీ కాలనీలో శనివారం జరిగింది. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు నల్లగుల్ల నాంచారమ్మ మనుమడు రెండున్నర ఏళ్ల గరికె శ్యాం తన ఇంటి ముందు ఆడుకుంటూ ఆటో కింద పడ్డాడు. చేతిలో ఉన్న జామకాయ ఇంటి ముందు ఆగి ఉన్న ఆటో కింద పడటంతో బాలుడు ఆటో కిందకు వంగాడు. ఆటో డ్రైవర్ నాంచారయ్య చూడకుండా వాహనం నడపటంతో శ్యాం అక్కడికక్కడే మతి చెందాడు. కుటుంబ సభ్యులు హుటాహుటీన చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఎంపీడీఓ చేకు చిన్న రాట్నాలు, సర్పంచ్ వల్లూరు ఉమా, ఏఎంసీ డైరెక్టర్ మోతు కూరి ఏడుకొండలు, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి మృతదేహం పరిశీలించారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్‌పి శ్రీకాంత్

గ్రామాల్లో నిఘా ఉంచండి : డిఎస్‌పి

ప్రజాశక్తి-మొవ్వ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాలలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై నిఘా ఉంచి ఎప్పటి కప్పుడు తగు చర్యలు తీసుకోవాలని గుడివాడ డిఎస్పీ పి.శ్రీకాంత్ ఆదేశించారు.కూచిపూడి పోలీసు స్టేషన్ లో ఆయన శనివారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో నిర్వహించు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికల దృష్ట్యా ప్రతి గ్రామంలో జరిగే పరిణామాలపై ముందస్తు సమాచారం సేకరించి తగిన చర్య తీసుకోవాలన్నారు. ఎస్ఐ డి.సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కోడూరు మండలంలో శుక్రవారం అసైన్డ్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా పిట్టలంక పంచాయతీ సర్పంచ్ని పిలిచి సభ పైకి ఆహ్వానించకుండా అవమానించినందుకు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోడూరు మండలం పిట్టలంక గ్రామ సర్పంచ్ గా విధులు నిర్వహిస్తున్న కనకాల వెంకటేశ్వరరావుని ఆ గ్రామ ప్రజల పట్టాలు పంపిణీ చేస్తున్న సందర్భంగా సభా వేదిక పైకి పిలవకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనే అని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వైసీపీకి చెందిన మిగిలిన గ్రామ సర్పంచ్లను వేదిక మీద పిలిచి పదవులు లేని వారిని కూడా వేదిక మీదకు పిలిచి పిట్టలంక సర్పంచిని మాత్రం వేదిక మీద పిలవకుండా అవమానించడం సిగ్గుచేటు అన్నారు. సంబంధిత అధికారులు సర్పంచి వెంకటేశ్వరరావుకు క్షమాపణలు చెప్పాలన్నారు.

పోర్టు పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి : కొల్లు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సామాజిక యాత్ర చేసే అర్హత మీకు ఉందా అని ప్రశ్నిస్తే స్థానిక శాసన సభ్యులు పేర్ని నాని ఫ్రస్టేషన్‌తో తనను వ్యక్తిగతంగా, తన చదువుగురించి, తన కుటుంబం గురించి అవాకులు చవాకులు మాట్లాడుతున్నాడని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం రవీంద్ర నివాసంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తన చదువు గురించి ఏదైనా అపోహ ఉంటే ఎక్కడికి రమ్మంటే అక్కడికివస్తానని, నా చదువు, నీ చదువు, నీ కొడుకు చదువు గురించి చర్చిద్దామని అన్నారు. తండ్రి

బతుకుండగానే ఎమ్మెల్యే పదవికి అప్లికేషన్ తాను పెట్టుకోలేదని ఎద్దేవా చేశారు. 2014లో పోర్ట్ మొదలెట్టకపోతే ముక్కు నెలకు రాస్త అన్నావని, పోర్ట్ పేరుతో సముద్రపు మట్టిని తరలించి సొమ్ము చేసుకుం టున్నావన్నారు. పోర్ట్ పనులు,బిల్లులపై శ్వేత పత్రం విడుదల చేయగలవా అని సవాల్ విసిరారు. ఏ అధికారం ఉందని నీ కుమారుణ్ణి ప్రభుత్వ కార్యక్రమాల్లో కుర్చోపెడుతున్నావని ప్రశ్నించారు. తండ్రి కొడుకులిద్దరూ మచిలీపట్నాన్ని ఒక అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మార్చేశారని ఆరోపించారు.

నివాళులర్పిస్తున్న మల్లంపల్లి ఆంజనేయులు, తదితరులు

అసైన్డ్ భూముల లబ్ధిదారుల పేర్లు వెల్లడించాలి

ప్రజాశక్తి-గుడివాడరూరల్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు అసైన్డ్ లబ్ధిదారుల పేర్లను గ్రామ-వార్డు సచివాలయాల బహిరంగ నోటీసుతో ఉంచాలని వ్యవసాయ కార్మిక సంఘం గుడివాడ రూరల్ కార్యదర్శి పి.ప్రభుదాసు డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కిశోర్కు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వాలు దఫదఫాలుగా పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను ప్రస్తుత ప్రభుత్వం శాశ్వత హక్కు కల్పించే ఉద్దేశ్యంతో 9జె77 చట్ట సవరణ చేసిందన్నారు. ఈ భూములు అన్యాక్రాంతమై అనేక మంది పెత్తందారుల చేతుల్లో ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో వాస్తవ లబ్ధిదారుల పేర్లు సచివాలయలలో బహిరంగ పరచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.

డీటీకి వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం గుడివాడ రూరల్ కార్యదర్శి పి.ప్రభుదాసు

ప్రభుత్వ ఆదేశాలు అమలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

వర్షంపడినప్పుడు విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దు : ఎఇ

ప్రజాశక్తి-గన్నవరం : తుఫాన్ వలన వర్షాల, గాలులతో రైతులకు సంబంధించిన కొందరివి కరెంట్ మోటార్లు మునిగి వుంటాయని, స్టార్టర్స్, డబ్బాలు తడిసివుంటాయని అందువల్ల జాగ్రత్తగా ఉండాలని గన్నవరం విద్యుత్ శాఖ ఏఈ రాజు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ..సర్వీసెస్ వైర్స్ డామేజెస్ అవుతా యన్నారు. స్తంభాలు పడిపోవచ్చు, వైర్స్ తెగిపోవచ్చు,కావున వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయవద్దన్నారు. ఆక్వా రైతులు, ఏరియేటర్స్ ను ముట్టుకోనరాదని విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే మీ ఇంటికి సంబందించిన సర్వీస్ వైర్లని కాని, వాటితో వేలాడే ఇనుప తీగలను కానీ, కరెంట్ స్తంభాలను కానీ,ఇనుప స్తంభాలను కానీ, లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడిన కానీ, ముట్టుకొనే ప్రయత్నం చేయకండన్నారు. ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు జాగ్రత్త, వాహనాలలో వెళ్ళేటప్పుడు జాగ్రత్త, అలాగే తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఏదైనా విద్యుత్ సమస్య వుంటే, తీగలు తెగి ఉన్న, పోల్స్ పడిపోయిన వెంటనే లైన్‌మాన్ కు కానీ, సబ్ స్టేషన్స్ కు కానీ, 1912 నెంబరుకుగానీ తెలియజేయాలన్నారు.

కోటయ్యకు నివాళులు

ప్రజాశక్తి-గన్నవరం : ముస్తాబాద్ గ్రామంలో సిపిఎం నిర్వహించిన అనేక ఉద్యమాల్లో పాల్గొని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన వారిలో కోటయ్య ఒకరని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తెలిపారు. ముస్తాబాద సిపిఎం పార్టీ సానుభూతిపరుడు తాడిశెట్టి కోటయ్య(91) మృతిచెందారు. మరణించారు. పార్టీ నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, కైలే యేసుదాసు, దాసే బాబురావు, బొడ్డు బాలసౌరి, కళ్ళం రాంబాబు, కళ్ళం కోటయ్య, పొట్లూ వెంకటరాంబాబు, సిగిరిపల్లి నాగరాజు, ప్రసాద్, నాని, జంపన పెద్ద అంకాలు తదితరులు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ముస్తాబాద్ గ్రామంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాల్లో కోటయ్య పాల్గొన్నారని, వద్ధాప్యం వల్ల పార్టీ సభ్యత్వం రెన్యూవల్ చేయలేకపోయారని ఐనా అభిమానిగా ఉండి తన వంతు పనిచేశారని వివరించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ధాన్యం రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-మోపిదేవి : తుఫాను నేపథ్యంలో ఆరబెట్టు కుంటున్న ధాన్యం మొత్తం నిబంధనలు పక్కనపెట్టి రైస్ మిల్లులకు చేరేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి గవిని శివరామకృష్ణ లు డిమాండ్ చేశారు. మోపిదేవి మండలం మోపిదేవి కొక్కిలిగడ్డ ప్రధాన రహదారి పక్కన రైతులు ఆరబెట్టుకుంటున్న ధాన్యాన్ని టిడిపి నాయకులు శనివారం పరిశీలించారు. ఈ ఏడాది కూడా ఆర్బికేల ద్వారా రైతు వ్యతిరేక నిబంధనలతో ఇబ్బందిపెట్టడం తగదన్నారు. సంచులు, మిల్లుల కేటాయింపులోనూ జాప్యం జరుగుతోందని, జాప్యం లేకుండా వాటిని అందించాలన్నారు. వాతావరణం బాగా లేని పరిస్థితుల్లో తుఫాన్ నుంచి ధాన్యాన్ని కాపాడుకోవడానికి టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి గవిని శివరామకృష్ణ, కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు ,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సిరివెళ్ల పుల్లారావు ఉన్నారు

నియామకపత్రం అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడివాడ నియోజకవర్గం రాధా రంగా మిత్రమండలి జాయింట్ సెక్రటరీగా గుడ్లవల్లేరు కు చెందిన బుల్లాత్యాగరాజు కింగ్ నియమితులయ్యారు. రాష్ట్ర "రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని బుల్ల కింగ్ అందుకున్నారు.

కెరీర్ గైడెన్స్‌పై సదస్సు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉద్యోగాల నియామకానికి నిర్వహించే గ్రూప్ పరీక్షలకు ఆర్ట్స్ సబ్జెక్టులు ఎంతో ఉపయోగపడతాయని ఆంధ్ర విశ్వవిద్యాలయ డీన్ వీర్రాజు అన్నారు. ఏజీఅండ్ఎస్ ఎస్ డిగ్రీ కళాశాలలో ఈ-క్లాస్ రూంలో కేరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసం అనే అంశముపై ఆర్థిక, రాజనీతి, చరిత్రశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సివిల్ సర్వీసెస్ వంటి పోటీ పరీక్షలకు అర్థశాస్త్రం, చరిత్ర, రాజనీతి శాస్త్రం ఉపయోగపడ తాయని సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్, ట్రైబల్ కార్పోరేషన్ జనరల్ మేనేజర్ సీపీ మణికుమార్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీరాం అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో కళాశాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, అధ్యాపకులు ఎన్ రామారావు, సీహెచ్ సంధ్యారాణి, టి నరసింహారావు పాల్గొన్నారు.

పరీక్షకు ఏర్పాట్లు పూర్తి : డిఇఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ఆదివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు మొత్తం 4188 మంది విద్యార్థులు హాజరు అవుతారని కృష్ణాజిల్లాలో మొత్తం 22 పరీక్ష కేంద్రాలను రెవెన్యూ డివిజన్ కేంద్రము లైన మచిలీపట్టణం లో 9, గుడివాడ లో 7, మరియు ఉయ్యూరు 6, కేంద్రాలను ఈ పరీక్ష కోసం ఏర్పాటు చేశామన్నారు.

నూతన విద్యా విధానంతో చేటు

ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా మహాసభలో ఎంఎల్‌సి లక్ష్మణరావు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: విద్య కార్పొరేటీకరణ అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణకు ఉద్యమాలు చేపట్టాల్సి ఉందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. బిజెపి ప్రభుత్వం జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) పేరుతో తీసుకొస్తున్న నూతన విద్యా విధానంతో ప్రమాదం పొంచి ఉందని, విద్యా రంగానికి నష్టం కలిగించే విధానాలను ప్రభుత్వాలు మానుకోవాలని చెప్పారు. రెండు రోజుల పాటు పాటు జరగనున్న ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ సందర్భంగా శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ బస్టాండ్ నుండి బలుసుపాడు సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం ఉక్కు కళావేదిక దగ్గర ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపినాయక్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో లక్ష్మణరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.కళాశాల హాస్టల్‌కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, జిఒ నెంబర్ 77 వెంటనే రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. కొత్తగా తీసుకొచ్చిన విద్యా విధానం వల్ల విద్యార్థులకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడంలో వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షురాలు ఎస్.నాగమణి, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కాసరగడ్డ నాగేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు కోటా కృష్ణ, గౌస్‌మియా, బి.రాము, ఎస్.ప్రణయతేజ, వై.కమల్ కుమార్, ప్రదీప్, వంశీ, కుమార్, ఎం.కృష్ణయ్య, సుధానంద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

పట్టణంలో ర్యాలీ

అమిర్తలో క్రిస్మస్ కేక్ మిక్సింగ్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: చెన్నైస్ అమిర్త ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో క్రిస్మస్ సందర్భంగా ఫ్రూట్ మిక్సింగ్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేకంగా డ్రై ఫ్రూట్స్‌తో చేసిన కేకును అందించడం ప్రత్యేకత. ఇందులో భాగంగానే నగరంలోని చెన్నైస్ అమిర్త కళాశాల విద్యార్థులు వివిధ రకాలైన డ్రై ఫ్రూట్స్ తో మిక్సింగ్ చేసి కేకును తయారు చేస్తారు. ఇందులో భాగంగా మిక్సింగ్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధ్యాపకులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రాండ్ విజయవాడ బై జిఆర్టి జనరల్ మేనేజర్ హరిప్రసాద్, హెచ్ ఆర్ మేనేజర్ వాసుదేవ్, అండ్ అసిస్టెంట్ హెచ్ ఆర్ ఎన్ ప్రియాంక, సౌస్ చెఫ చిన్ని దేవరాజు, ప్రత్యేక ఆకర్షణగా మిస్ కృష్ణవేణి నిలిచారు, కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ దాసరి నరేష్ పాల్గొన్నారు.

ఔషధ మొక్కల ప్రదర్శన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఏపీ ప్రభుత్వం ఆయుష్ శాఖ ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ వారి ఆధ్వర్యంలో శనివారం ఔషధ మొక్కల ప్రదర్శన, మెడిసినల్ ప్లాంట్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో దాదాపు 150 రకాల మెడిసినల్ ప్లాంట్స్ గురించి వివరిస్తూ అవి ఏరకంగా వ్యాధులను నివారణ చేయటంలో ఉపయోగపడతాయి, వాటి నుండి ఏ రకమైన ఔషధాలు తయారు చేస్తారు, మొదలగు అంశాలను గూర్చి ఆయుష్ వైద్యాధికారులు డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కవిత, డాక్టర్ కష్ణమోహన్, వాగ్దేవి కళాశాల మైక్రో బయాలజీ ఫుడ్ టెక్నాలజీ బైపీసీ విద్యార్థినిలకు వివరించారు. అనంతరం స్థానిక ప్రైవేట్ పాఠశాలు చేగు విద్యాలయం, నాగార్జున విద్యాలయం, విజ్ఞాన్ హై స్కూల్, లిట్ లాంగ్వేజ్ హై స్కూల్ విద్యార్థుల విద్యార్థిని, విద్యార్థులకు ఈ ఔషధ మొక్కల గురించి వివరించారు. ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ బుస సరిత, ప్రిన్సిపాల్ సురేష్, డైరెక్టర్ జ్వాలిత్ సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి ఐదో డివిజన్ కౌన్సిలర్ మొగిలి దయా ఆధ్వర్యంలో విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు వంద మంది అనాథలకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి మొగిలి పాల్ చూపిన సేవా మార్గాన్నే తాను కూడా ఎంచుకున్నట్లు తెలిపారు. తాను నిర్వహిస్తున్న క్యాపో సొసైటీ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మైక్రోసాఫ్ట్ ఇనిస్ట్యూట్‌లో శనివారం టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ అధ్వర్యంలో నిరుద్యోగ యువతకు మరియు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మూడు నెలలు కంప్యూటర్ లో ట్రాలీ కోర్సును ఉచితంగా శిక్షణ అందిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఇనిస్ట్యూట్ లో శిక్షణ పొందుతున్న యువతకు ఉచితంగా మెటీరియల్స్ ను రాజగోపాల్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి షేక్ అన్వర్, మైక్రోసాఫ్ట్ ఇనిస్ట్యూట్ అధినేత షేక్ అస్లాం పాల్గొన్నారు.

వేద విద్యార్థులకు 'అమ్మఒడి' వర్తించేలా కృషి

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: వేద పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు, వేద విద్యార్థులకు అమ్మఒడి పథకం వర్తించేవిధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరరావు అన్నారు. నగరంలోని బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా చనిపోయిన పేద బ్రాహ్మణుల కుటుంబాలను ఆదుకోనున్నట్లు తెలిపారు. గరుడ పథకం ద్వారా మరణించిన కుటుం సభ్యుల వారసులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున అందించనున్నట్లు తెలిపారు. పౌరహిత్యాన్ని బ్రాహ్మణ కుల వృత్తిగా గుర్తించాలనే విషయంలో తగు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఉపనయన స్కీమ్, కళ్యాణమస్తు పథకాల గురించి ప్రభుత్వానికి తగు సూచనలు ఇవ్వడానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈసమావేశంలో కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సుసర్ల, డైరెక్టర్లు బి.అనుపమ, పూర్ణానంద, శర్మ, వై.సాయి సురేష్ పాల్గొన్నారు.

జి.కొండూరు ఎస్ఐగా షబ్బీర్ అహ్మద్

ప్రజాశక్తి-మైలవరం: జి.కొండూరు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎండి షబ్బీర్ అహ్మద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. పేకాట, కోడి పందాలు వంటి జూద క్రీడలు నిర్వహిస్తున్న వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని కోరారు.

వ్యాసరచనలో 'నాగార్జున' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: టాటా బిల్డింగ్ ఇండియా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో తిరువూరు నాగార్జున హై స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. రీసైక్లింగ్ అంశంలో జూనియర్, సీనియర్ విభాగాల్లో జరిగిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సొంతం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ కె నరసింహారావు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఉత్సాహంగా వంటల పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కష్ణాజిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గద్దె అనురాధ పేర్కొన్నారు. శనివారం మొగల్రాజపురంలోని ఒక హోటల్లో రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు మాస్టర్ చెఫ్ పోటీలు నిర్వహించారు. విశాఖపట్నం హైదరాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన మహిళా మణులు ఈ పోటీలలో పాల్గొని వారు తయారుచేసిన వంటలను ప్రదర్శించారు. పోటీల్లో గెలుపొందిన సునైనా జాస్మిన్‌లకు మాస్టర్ చెఫ్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ గతంలో మహిళలు వంటగదికే పరిమితమయ్యే వారని, ప్రస్తుత ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభ పరిణామమని పేర్కొన్నారు. మహిళా మండలి కోసం ప్రత్యేకంగా వంటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రౌండ్‌టేబుల్ ఇండియా లేడీస్ సర్కిల్ ఏరియా చైర్ పర్సన్ డాక్టర్ శాంతి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో విద్యారంగ అభివద్ధికి ఎంతగానో పెద్దపీట వేస్తున్నామని తరగతి గదులను నిర్మించడంతోపాటు, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా టాయిలెట్స్ కూడా నిర్మించామని తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ చెఫ్ ప్రోగ్రామ్ కన్వీనర్ ఐశ్వర్య, ఏరియా చైర్ పర్సన్ డాక్టర్ శాంతి, చైర్‌పర్సన్ సునయన, సభ్యులు డాక్టర్ ప్రశాంతి, అలేఖ్య కాట్రగడ్డ, కాట్రగడ్డ వినీత తదితరులు పాల్గొన్నారు.

9న మెగా లోక్‌అదాలత్

ప్రజాశక్తి-తిరువూరు: ఈనెల 9న జరుగు మెగా లోక్ అదాలత్‌ను విజయవంతంగా జరిగేందుకు పోలీసులు, న్యాయవాదులు ఒకరినొకరు సమన్వయం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియ ర్ సివిల్ జడ్జి కె.మోతీలాల్ పేర్కొన్నారు. స్థానిక కోర్టు బార్ హాల్లో ఆయన అధ్యక్షతన లోక్ అదాలత్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీపడతగిన కేసులను రాజీ చేసి మెగా లోక్ అదాలత్ జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమలో బార్‌అసోసియేసన్ ప్రధాన కార్యదర్శి అంకిరె డ్డి అంజనరెడ్డి, ఎజిపి మాలావత్ రాము, సీనియర్ న్యా యవాదులు అత్తునూరు ప్రబాకరరెడ్డి, మోదుగుమూడి శ్రీనివాసరావు, చింతల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ధనం బోర్డులో మండవ కాలేజీ వెనకాల కోడి పందాలు వేస్తున్నారు అనే సమాచారం మేరకు జగ్గయ్యపేట ఎస్సై రామారావు ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రెండు కోళ్లు, రెండు కత్తులు, పది బైకులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి శనివారం జగ్గయ్యపేటకు చెందిన బండారు రవికుమార్, పద్మ దంపతులు రూ.10116, సూర్యాపేట జిల్లా బూరుగుగడ్డకు చెందిన గుళ్లపల్లి శివాజీ కుమార్తె అద్వైత రూ.10116 విరాళంగా అందజేశారు. దాతలకు ప్రసాదం, శేషవస్త్రములు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.శ్రీరామవరప్రసాదరావు అందజేశారు.

యువకుడికి దేహశుద్ధి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చిల్లకల్లు జగ్గయ్యపేట రహదారి మధ్యలో స్కూటీ పై ప్రయాణిస్తున్న యువతిని ఒక యువకుడు శనివారం పలుమార్లు ద్విచక్ర వాహనంతో క్రాస్ చేసి అడ్డగించి స్కూటీ తాళం లాక్కొని వేధింపులకు గురిచేశాడు. దీంతో యువకుడికి రోడ్డుపై ప్రయాణిస్తున్న తోటి ప్రయాణికులు దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

పోటీతత్వంతో మెరుగైన ఫలితాలు

- మచిలీపట్నం పోర్ట్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. దయాసాగర్
- ముగిసిన కృష్ణా తరంగ్-2023 యువజనోత్సవాలు

మాట్లాడుతున్న పోర్టు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ దయాసాగర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రాబోయే ఇరవై సంవత్సరాల కనుగుణంగా విద్యలో నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని, పోటీతత్వంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మచిలీ పట్నం పోర్ట్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం దయాసాగర్ సూచించారు. మచిలీపట్నం కష్ణా యూనివర్శిటీ లో నిర్వహిస్తున్న కష్ణా తరంగ్ 2023 యువజనోత్సవాలు ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా గా వచ్చిన దయాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆట పాటలలో రాణిస్తే జీవితం లో పైకి వస్తారన్నారు. యువతే భారత సంపదఅని, ప్రపంచాన్ని శాసించే సత్తా భారత యువతకు వుందన్నారు. ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి అద్యక్షోపన్యాసం చేస్తూ నిర్ణయం తీసుకున్న పది రోజుల స్వల్ప సమయంలో కృష్ణా తరంగ్2023 ఉత్సవాలు వుత్సాహంగా, ఉల్లాసంగా మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 840 మంది విద్యార్థులు 27 విభాగాల్లో పోటీపడ్డారని, విద్యార్థుల్లో ఐక్యత, స్నేహభావం పెంపొందించుకోవడం కోసం ఇలాంటి కార్యక్ర మాలు దోహదం చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ సెక్రెట రీ కె రాజ్ కుమార్, ఆర్‌డిఓ వాణి, బెరకా సంస్థ కార్యదర్శి కిరణ్ పాల్, రిజిస్ట్రార్ డా వీర బ్రహ్మచారి, కృష్ణా తరంగ్ 2023 కన్వీ నర్ డా ఎం కోటేశ్వరరావు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుందర కష్ణా తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానికి డా విజయ కుమారీ స్వాగతం పలుకగా డా నవీన లావణ్య లత వందన సమర్పణ చేశారు.

మాట్లాడుతున్న వీసీ జ్ఞానమణి

ఓవరాల్ ఛాంపియన్ సిద్ధార్థ కళాశాల

మొదటి రన్నరప్ దుర్గామల్లేశ్వర మహిళా కళాశాల

ఓవరాల్ ఛాంపియన్ గా సిద్ధార్థ కళాశాల : కష్ణా తరంగ్ 2023 ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ నీ విజయవాడ పి బి సిద్ధార్థ కళాశాల సాధించింది. మొదటి రన్నర్ గా విజయవాడ దుర్గా మల్లేశ్వర మహిళా కళాశాల, రెండో రన్నర్ ఆప్ గా విజయవాడ నలందా కళాశాల నిలిచాయి. విజేతలకు ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ట్రోఫీలు అందచేశారు.

నిబంధనలతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-కంకిపాడు : తుఫాను తీవ్రత సందర్భంలో తేమ శాతం, జిపిఎస్ మొద లగు నిబంధనలతో సంబంధం లేకుండా నూర్చిన ధాన్యం మొత్తం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. కంకిపాడు మండలం జగన్నాధపురం, కొలవెన్ను ,పునాదిపాడు, కంకిపాడు గ్రామాలలో కౌలు రైతు సంఘం బృందం పర్యటన చేసి, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ, ధాన్యం నూర్చి 5 ,6 రోజులైనా రవాణా కోసం లారీలు పంపటం ఆలస్యం అవుతుందని, తుఫాను నేపథ్యంలో రైతులలో ఆందోళన పెరుగుతుందని అందువలన ప్రభుత్వం వెంటనే స్పందించి జి పీ ఎస్, తేమ శాతంతో సంబంధం లేకుండా వెంటనే రవాణా చేయాలన్నారు. ఎకరానికి ఎన్ని బస్తాలు పండినా మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో ముందుగా నూర్చిన ధాన్యాన్ని అలాగే ఉంచి, అధికార పార్టీ అనుచరులవి నిన్న, ఈరోజు నూర్చిన ధాన్యాన్ని రవాణా చేస్తున్నట్లు తమ దష్టికి వచ్చిందని, ఇది సరైనది కాదని, చిన్నా, పెద్దా, తారతమ్యం లేకుండా ప్రతి రైతు దగ్గర, ప్రతి గింజా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు జె రవి, వి జాన్ మోజెస్, టి నరేష్ , ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడ్డ సిటీ కేబుల్ జర్నలిస్ట్ కల్లేపల్లి చంద్ర కుటుంబానికి సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్డబ్ల్యువో సాల్మన్ రాజు రూ 6 వేల ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం అవనిగడ్డ ప్రెస్ క్లబ్ వద్ద జరిగిన కార్యక్రమంలో నగదును లైన్స్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు కు హెచ్ డబ్ల్యు ఓ లు బాబురావు ప్రసా దూరావు లు అందజేశారు. ప్రెస్ క్లబ్ సభ్యులు కోట సుబ్బారావు, అలపర్తి గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కోడూరు : తుఫాను హెచ్చరిక నేపథ్యంలో రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని కోడూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి ఎం.శ్రీధర్ అన్నారు. శనివారం ఉల్లిపాలెం, కోడూరు, లింగారెడ్డి పాలెం గ్రామపంచాయతీ పరిధిలలోని వరి పొలాలను ఎం.శ్రీధర్ పరిశీలించి రైతులతో మాట్లాడుతూ పంట గింజ గట్టిబడి కోతకు సిద్దముగా వున్న వరిలో సత్వరమే కంబైన్డ్ హర్వెస్టర్ ఉపయోగించి వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతములో వర్షమునకు తడవకుండా ఆరబెట్టుకోవడం ,తగినన్ని టార్పలిన్ ,పాలిథిన్ పట్టాలను పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవడం ,తుఫాను వెలిసిన తరువాత ఆ ధాన్యమును ఆరబెట్టుకునే విధముగా ఉండాలన్నారు. వరి పంట కోసి పనలు చేనులో వుండే పరిస్థితులలో తక్షణమే పనలను కట్టలు కట్టి కుప్పలు పోసి పంటను వర్షములు నుండి తడవకుండా కోవాలన్నారు. తడిసిన పనలలో మొలకలు రాకుండ 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ పై ముందస్తుగా పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం రైతులను ఆదుకోవాలని వినతి

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : తుపాను ప్రభావం నేపథ్యంలో తేమశాతంతో నిమిత్తం లేకుండా రైతులను ఎటువంటి ఇబ్బంది కలగజేయకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో వరి కోత మిషన్లతో కోతలు కోస్తున్నారని, అందువలన కొన్నిచోట్ల సర్వర్లు కూడా పనిచేయడంలేదని, అఫ్ లైన్ లో నైనా మొత్తం ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. అలాగే ధాన్యం రవాణాకు ఇబ్బంది కలక్కుండా వాహనాలు కూడా సత్వరమే అందుబాటులో ఉంచాలన్నారు. సీనియర్ రైతు నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, బొడ్డు నాగరాజు,తలారి నాంచారయ్య పాల్గొన్నారు.

తుపానుతో అన్నదాతల్లో ఆందోళన

చల్లపల్లిలో ధాన్యంపై పట్టాలు కప్పుతున్న దృశ్యం

ఉయ్యూరులో ధాన్యం ఎత్తుతున్న దృశ్యం

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : వాతావరణం మార్పు హెచ్చరికలకు తోడు ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిబంధనలు వరి రైతులను మరింత కుంగదీస్తున్నాయి. శనివారం వాతావరణం లో వచ్చిన మార్పులతో రైతులు పంటను కాపాడుకునేందుకు పరుగులు తీస్తున్నారు. గత కొన్ని రోజులుగా వరికోతలు ముమ్మరంగా సాగుతున్నా, ధాన్యం కొనుగోలులో జాప్యం కారణంగా కల్లాల్లో, కుప్పల మీద, రోడ్లపై ధాన్యం ఎక్కువగా ఉండిపోయింది. ధాన్యం ఆరబెట్టిన రైతులు బరకాలతో కప్పిఉంచుతుండగా, మరికొందరు రైతులు ధాన్యం బస్తాల వద్ద హమాలీల కోసం ఎదురు చూస్తున్నారు. బాపులపాడు మండలంలో అధికారిక గణాంకాల ప్రకారం 46 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుందని అంచనాలున్నాయి. ధాన్యం కొనుగోలుకు సరిపడిన సంచులు, రవాణా సౌకర్యం, హమాలీలను ఏర్పాటు చేయడంతో పాటు ముందస్తు చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానుమోలు వద్ద రహదారిపై సంచుల్లో నింపిన ధాన్యం ఎత్తేందుకు హమాలీలు లేక తెల్లవారుఝాము నుండి పడిగాపులు పడుతున్నామని శ్యామ్ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఎకరాలను కౌలుకు తీసుకుని వరిపంట వేసానని, ధాన్యం నూర్చి ఆర్బీకేకు శాంపిల్ తీసుకెళ్లగా తేమశాతం అధికంగా ఉంది ఆరబెట్టాలన్నారని, వాతావరణం చూస్తే అరబెట్టేలా లేదని ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్నానని తిప్పనగుంటకు చెందిన కౌలురైతు కనిజం సాంబశివరావు వాపోయారు. చేసేదేమీ లేక తక్కువ ధరైనా బస్తాకు 1300 రూపాయలకు ధాన్యం అమ్మబోతున్నా నన్నారు.**ప్రజాశక్తి-ఘంటసాల** : తుఫాను రైతాంగం పై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం పండించిన పంటను ఎలా కాపాడుకోవాలోనని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. శనివారం వాతావరణంలో వచ్చిన మార్పులతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. ఘంటసాల మండలంలో 18,295 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. 11,034 ఎకరాల వరి పంటను ఇప్పటికే కోత కోశారు. ప్రస్తుతం 479 ఎకరాల్లో వరి పంట పనల మీద ఉండగా, యంత్ర సహాయంతో 300 ఎకరాల్లో కోత కోసిన పంట రాశులపై ఉంది. మిగిలిన పంటను కొంతమంది రైతులు పోగు చేసుకోగా, మరి కొంతమంది రైతులు విక్రయించుకున్నారు. వాతావారణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో శనివారం ఉదయం నుంచి పంటను పోగు చేసుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు.

తేమ శాతం నిబంధనలు సడలింపు : ఏవో

తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం సేకరణకు సంబంధించిన తేమశాతం నిబంధనలను సకలించినట్లు వ్యవసాయ శాఖాధికారి కె.మురళీకష్ణ తెలిపారు. యంత్ర పరికరాలతో కోత కోసి ఆరబెట్టిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి సేకరించి మిల్లర్లకు తరలిస్తామన్నారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : తుపాను హెచ్చరికలు, ఆకాశంలో మబ్బులు, మారిన వాతావరణంతో రైతులు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఆరుగాలం కపపడి పండించిన పంట చేతికొస్తున్న తరుణంలో వాతావరణ మార్పు తుపాను హెచ్చరికలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. యంత్రాలతో కోతకోయించి రోడ్డపక్క దాన్యం ఆరబెట్టిన రైతులు కూలీలతో పోగు వేయించి తడిసి పోకుండా పట్టాలు కప్పి నానా తంటాలు పడుతున్నారు.

లారీల కోసం రైతులు ఆగచాట్లు : కోతకోసి రోడ్ల పక్క ఆరబెట్టిన ధాన్యం కాటావేసి మిల్లులకు తోలేందుకు రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పుడుతున్నారు. దాన్యం అరబెట్టి వారం రోజు లు గడిచిన మిల్లులకు తోలేందుకు అధికారులు లారీలు కేటాయించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పెద్దరైతులు, పలుకుబడి ఉన్న వారికి లారీలు కేటాయిస్తున్నారని చిన్న, కౌలు రైతులు ఆరోపిస్తున్నారు. మిల్లులకు బ్యాంకు గ్యారెంటీలు లేక ధాన్యం ఎవరికి తోలాలో తెలియక సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. లారీలు ఇవ్వడం లేదు దాన్యం రోడ్డుపక్క ఆరబోసి వారం రోజులైనా ఇంతవరకు బారీ కేటాయించలేదు. వర్ష సూచనలతో గుండెలు అదురుతున్నాయి. లారీలు పెద్దరైతులకే కేటాయిస్తున్నారు అని కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారడంతో పంట చేతికి వస్తుందో లేదో అని అన్నదాతలు దిగాలు పడుతున్నారు. శనివారం ఆకాశం మేఘవతమై ఈదురుగాలు వీచడం, సాయంత్రం చిన్నపాటి చినుకులు పడటంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. కొంతమంది రైతులు యంత్రాలతో కోతలు కోసి రహదారుల పైన ఆరబెడుతున్నారు. ఆరబెట్టి ధాన్యాన్ని సంచుల్లో నింపి ట్రాక్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

ఘంటసాలలో పట్టాలు కప్పుతున్న కూలీలు

బాపులపాడులో వరికుప్ప వేస్తున్న కూలీలు

ఉయ్యూరులో కోతలు కోసిన దృశ్యం

పొందుగుల మహిళలు రాష్ట్రానికి ఆదర్శం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : పొందుగుల గ్రామ సమాఖ్య మహిళల సంఘటిత శక్తి సామర్థ్యాలు, ఐక్యత, ఆర్థిక స్వావలంభన, సామాజిక స్పృహ రాష్ట్ర మహిళలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. కమ్యూనిటీ కాంట్రాక్టు విధానంలో పొందుగుల గ్రామంలో ఇంటింటికీ కుళాయి పనులను విజయవంతంగా నిర్వహించిన పొందుగుల గ్రామ సమాఖ్య సభ్యులు బి.ఆదిలక్ష్మి, ఎ.ఉమారాణి, బి.ఎలిజబెత్ రాణి, జి.వెంకటేశ్వరమ్మ, జి.బన్నిలను శనివారం కలెక్టర్ ఢిల్లీరావు నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పొందుగులలో జల జీవన్ మిషన్ నిధులు రూ.3.50 లక్షలతో డిస్ట్రిబ్యూషన్ పైపులైను నిర్మించి 35 కుళాయిల ఏర్పాటు పనులను అప్పగించినట్లు చెప్పారు. అయితే మంజూరు చేసిన నిధుల్లో కేవలం రూ.2.55 లక్షలకే 50 గహాలకు కుళాయిలు అమర్చి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. తద్వారా ప్రభుత్వానికి రూ.95 వేలు ఆదా చేయడంతోపాటు అప్పగించినదానికి అదనంగా మరో 15 గహాలకు నీటి సౌకర్యం కల్పించాని అన్నారు. పంచాయితీరాజ్ గ్రామీణ అభివద్ధిశాఖ ప్రత్యేక కార్యదర్శి బి. రాజశేఖర్ వ్యక్తిగత చొరవ తీసుకొని గ్రామ సమాఖ్య మహిళలతో ఈ పనులు నిర్వహించాలని నిర్ణయించి రాష్ట్రంలో ప్రప్రథంగా పొందుగుల గ్రామాన్ని ఎంపిక చేశారని తెలిపారు. జిల్లా గ్రామీణాభివద్ధి ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో మహిళలకు పనులు అప్పగించారని, ఆయన నమ్మకాన్ని మహిళలు నిలబెట్టారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ దేవినేని వెంకటరమణ, జిల్లా సహకార అధికారి శాఖ సిహెచ్.శైలజ, ఎపియం యం.శామ్యూల్, ఐబీ పవన్ జ్యోతి పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 15 నుంచి నిర్వహించనున్న "ఆడుదాం ఆంధ్రా' క్రీడోత్సవాలకు సంబంధించి క్రీడా పరికరాల కిట్లను జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ శనివారం తన క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాల అధికారులకు పంపిణీ చేశారు. క్రీడల దిశగా యువతను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మైదానాలను సిద్ధంచేసి, క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువులోగా జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లోని సచివాలయాలకు స్పోర్ట్స్ కిట్లను అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో చీఫ్ కోచ్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

స్టెనోగ్రాఫర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణా జిల్లా న్యాయ విభాగంలో అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్న ఆరు స్టెనోగ్రాఫర్ (పర్సనల్ అసిస్టెంట్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కష్ణాజిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓసీ, ఓసీ (మహిళలు), ఓసీ (లోకోమోటార్ డిజబిలిటీ), ఓసీ (ఈడబ్ల్యూఎస్), బీసీ-ఎ, ఎస్‌సీ కేటగిరీల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు. నెలకు రూ.18,500 వేతనం ఉంటుందని, వయసు 2023, జులై 1 నాటికి 18-42 ఏళ్ల మధ్య ఉండాలని పేర్కొన్నారు. రిజర్వేషన్ కేటగిరీలకు నిబంధనల మేరకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుందని తెలిపారు. స్కిల్ టెస్ట్, మౌఖిక పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేషన్, టైప్‌రైటింగ్, షార్ట్ హ్యాండ్ తదితరాలకు సంబంధించిన ధ్రువపత్రాలను దరఖాస్తుతోపాటు 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్, కష్ణా, మచిలీపట్నంకు పంపాలని సూచించారు.

ప్రత్యేక సంక్షిప్త ఓటర్ సవరణను పరిశీలించిన దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం 23వ డివిజన్లోని బిషప్ హాజరయ్యా స్కూల్లో గల 190 నుండి 197 పోలింగ్ కేంద్రాలు, రైల్వే ఫంక్షన్ హాల్లో గల 155 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్ల సవరణ కార్యక్రమం సక్రమంగా జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. 80 సెంట్రల్ నియోజకవర్గం ఎలక్షన్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా ఉన్న ఆయన ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బిఎల్వోలు, బిఎల్‌ఎలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల లిస్టులు, మ్యాపులు బిఎల్వోలు తమ దగ్గర ఉంచుకొని సవరణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగించుకోవాలని కోరారు.

ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షలో ఓటుహక్కు నమోదు, వినియోగం అత్యంత కీలకమనికలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. వివాద రహిత ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఆరోగ్యంగా ఉండటం ప్రధానమన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా అప్రమత్తత, నిబద్ధతతో ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024 చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. విజయవాడ పటమటలో కోనేరు బసవయ్య చౌదరి బాలుర ఉన్నత పాఠశాలలో పది పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు ప్రత్యేక శిబిరాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటు నమోదుకోసం వచ్చిన యువ ఓటర్లతో మాట్లాడారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా చూసేందుకు, దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి బీఎల్‌వోలకు కలెక్టర్ మార్గనిర్దేశనం చేశారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడారు.

మహారాజశ్రీ ఏడవ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు, విజయవాడ
ఎ.ఎస్.నెం. 201/2015

Between
Pallapothu Lakshmi Saroja ... Appellant
And
Immidisetty Ranganayakulu (died) and
17 others ... Respondents

టు,
రెస్పాండెంట్ నెం.13 : ఇమ్మిడిశెట్టి జాహ్నవి, తండ్రి : (లేటు) ఇమ్మిడిశెట్టి వెంకట సుధాకర్ ఎలియాస్ సుధాకరరావు, నివాసం : డోర్ నెం. 36-1-2, ఉడ్‌పేట, మొగల్రాజపురం రోడ్డు, విజయవాడ-10.
రెస్పాండెంట్ నెం. 14 : ఇమ్మిడిశెట్టి సుమతి, భర్త : (లేటు) ఇమ్మిడిశెట్టి శ్రీనివాసరావు, నివాసం : డోరు నెం. 39-5-8, మౌలాలీ సాహెబ్ వీది, లబ్బీపేట, విజయవాడ-10.

పై నెంబరు అప్పీలు దావాను ఇందలి అప్పీలెంట్ దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలు దావా రెస్పాండెంటు నెంబర్లు 13 మరియు 14ల హాజరు నిమిత్తం ది.08-12-2023వ తేదీన వాయిదా కలదు. కావున పై తెలిపిన రెస్పాండెంటు నెంబర్లు 13 మరియు 14లు ది. 08-12-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట ప్రత్యక్షంగా గానీ, లాయరుగారి ద్వారా గానీ హాజరై వారి అభ్యంతరములు తెలియజేసుకొన వలెను. లేనియెడల రెస్పాండెంటు నెంబర్లు 13 మరియు 14ల పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఆదేశంతో)

విజయవాడ.
తేది :3-12-2023

అల్లం పద్మనాభం,
అడ్వకేట్ ఫర్ అప్పీలెంట్,
విజయవాడ.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, VIJAYAWADA
S.O.P. No. 33/2023

Between
Smt. Vinnakota Prasanna ... Petitioner
And
1. The Branch Manager, The then Exide Life Insurance Co. Ltd., Now merged and now called as HDFC Life, Vijayawada.
2. Smt. Ponneri Leela .... Respondents

GENERAL NOTICE

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా శ్రీ చోడగం కేశవఫణికుమార్ తన యొక్క జీవిత భీమా పాలసీ మొదటి ప్రతివాది ద్వారా పొందియున్నారు. సదరు పాలసీ హోల్డర్ అయిన ఫణికుమార్ తన యొక్క తల్లి గారిని నామినిగా పాలసీ యందు నియమించుకొని యున్నారు. కాని తల్లిగారు అయిన చోడగం మీరాబాయిగారు ది. 14-01-2016 తేదీన మరణించినందున తదుపరి పాలసీ హోల్డర్ అయిన చోడగం ఫణికుమార్ గారు అవివాహితుడిగా ది.29-4-2021న మరణించి నందున పాలసీ మొత్తములను పొందుటకు పిటీషనర్ మరియు రెండవ ప్రతివాదులు మాత్రమే వారసులుగా అయివున్నారు. కావున పిటీషనర్ మరియు రెండవ ప్రతివాదులు పాలసీ మొత్తమునకు తామే అర్హులమని ఆ మొత్తము తమకు ఇవ్వమని కోరగా మొదటి ప్రతివాది శ్రీ కోర్టువారి వద్ద నుండి సక్సెషన్ సర్టిఫికెట్ తెచ్చుకొమ్మని కోరిన మీదట పై నెంబరు వ్యాజ్య గ్రంథమును పిటీషనర్ దాఖలు చేయటం జరిగింది. కావున పై వ్యాజ్య గ్రంథమునందు ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు వున్న యెడల ది. 05-12-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొన వలెను. లేనియెడల శ్రీకోర్టువారు పైనెంబరు వ్యాజ్యమును చట్ట ప్రకారం తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(బై ఆర్డర్)

వాయిదాతేదీ : ది.05-12-2023
ఉదయం 10-30 గం.లకు.
విజయవాడ.
ది.25-12-2023

సిహెచ్.సుబ్బారావు, బి.కాం., ఎల్ఎల్‌బి.,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్
కె.ఎల్.రావురోడ్డు, అజిత్‌సింగ్‌నగర్,
విజయవాడ. సెల్ : 98482 77646

మొదటిపేజీ తరువాయి

జల్లులు ప్రారంభం

కృత్తివెన్ను, కోడూరు. నాగాయలంక మండలాల పరిధిలోని 110 కిలోమీటర్ల మేర ఉన్న సముద్ర తీరప్రాంతంలోని 23 బోటు ల్యాండింగ్ సెంటర్లలో వేట సాగించే 2,220 బోట్లను శనివారం సాయంత్రానికి ఒడ్డుకు చేర్చారు. బందరు, హంసలదీవి బీచ్‌లను అధికారులు మూసివేశారు.

నూర్చిన ధాన్యాన్ని రైతులు ఆఫ్‌లైన్‌లోనూ రైస్‌మిల్లులకు తరలించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. కృష్ణాజిల్లాలో 3 లక్షల 74 వేల 086 ఎకరాల్లో వరిసాగైంది. 85,605 ఎకరాల్లో వరి నూర్పిళ్లు పూర్తయ్యాయి. 85 వేల టన్నుల ధాన్యానికిగాను 45 వేల టన్నులు ఆన్‌లైన్లో మిల్లులకు తరలింది. ధాన్యం రవాణా వాహనాలకు జిపిఎస్ నిబంధన సడలించడం, ఆఫ్‌లైన్లో మిల్లులకు రవాణా చేసుకునే అవకాశం అధికార యంత్రాంగం ఇవ్వడంతో శనివారం ఒక్కరోజులోనే రైతులు 6 వేల టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. మిల్లులకు తరలించేందుకు వీలులేని ధాన్యం రాసులు తడిసిపోకుండా చూసుకునేందుకు రైతులు చర్యలు చేపట్టారు. ధాన్యంపైనా, వరి పనపోగేసిన కుప్పలపైన పాలిథిన్ పరదాలను కప్పారు. రెండు మూడు రోజుల క్రితం సాధారణ పద్ధతిలో కోత కోసిన వరి పనల్లో తేమ ఆరకపోవడంతో 20,402 ఎకరాల్లో కుప్పలు వేసే అవకాశం రైతులకు లేకుండా పోయింది. పనలు ఆరకుండా కట్టివేత కట్టి కుప్పులు వేస్తే ధాన్యం రంగుమారి పనికిరాకుండా పోతుంది. పనలపై ఉన్న పంటను ఎలా రక్షించుకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.

100 కిలోమీటర్ల వేగంతో గాలులు

తీవ్ర తుపాను ప్రభావం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలపై ఎక్కువగా ఉంటుందని, దీని ప్రభావంతో ఆదివారం నుంచి కోస్తా తీరం వెంబడి 80 నుంచి 100 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ స్థాయిలో గాలులు తీవ్రత ఉంటే వరి పంటకు నష్టం వాటిల్లుతుంది. కోత కోయకుండా ఉన్న లక్షలాది ఎకరాల్లోని వరి పొలాలు నెలవాలతాయి. కరెంటు, తాగునీటి సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉంటుంది. చెట్లు కూలిపోయే అవకాశం కూడా ఉంటుంది.

అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ల ఆదేశం

అవకాశం ఉండడంతో వెంటనే వీటిని పునరుద్ధరించేందుకు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుంటున్నారు. అవసరమైన ఇసుక బస్తాలు, గ్రావెల్, పవర్ రంపాలు, జనరేటర్లు వంటి మెటీరియల్ సిద్ధంగా ఉంచేలా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, విద్యుత్ అధికారులకు ఆదేశాలు అందాయి. రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. అధికారులకు, ఇతర సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు అప్రమత్తం చేశారు. పనలపై ఉన్న పంటను కుప్పలు వేసుకోవాలని, కోయని పంటను వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రచార మాధ్యమాలు, చాటింపుల ద్వారా హెచ్చరికలు చేస్తున్నారు. తీవ్రతను బట్టి అవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నారు.

రైతులకు అధికారుల సూచనలు

ఉమ్మడి కృష్ణాజిల్లాలో వరికోతలు ప్రారంభమయ్యాయి. మరోవైపు పగిలిన పత్తిని తీస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్‌టిఆర్ జిల్లా వ్యవసాయాధికారి ఎస్.నాగమణెమ్మ రైతులకు పలు సూచనలు చేశారు.

వరి రైతులకు : గింజగట్టిబడి కోతకు సిద్ధంగా ఉన్న వరిపైరును వెంటనే కంబైన్డ్ హార్వెస్టర్‌తో కోతకోసి వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతంలో వర్షానికి తడవకుండా ఆరబెట్టుకోవాలి. తగినన్ని టార్పలిన్, పాలిథిన్ పట్టాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచుకోవాలి. తుపాను వెలసిన తర్వాత ఆధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి. వరిపంటకోత కోసి పనలు పొలంలో ఉంటే తక్షణమే పనలను కట్టలు కట్టి, గూడు/కుప్పలు వేసుకొని తడవకుండా చూసుకోవాలి. కోతకోసి, పనలు పొలంలో తడిసిన సందర్భంలో కంకుల్లోని ధాన్యం మొలకెత్తకుండా ఉండేందుకుగాను ఐదు శాతం ఉప్పుద్రావణాన్ని పనలపై పిచికారీ చేయాలి. **పత్తి, మిరప రైతులకు :** పత్తి, మిరప చేలల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండా, ఆ నీరు వేగంగా, సులభంగా పారేలా ఎక్కువ సంఖ్యలో పొలంగట్లపై వాలుకు నిలువుగా గండ్లుచేయాలి. పత్తిపంటలో కాయలు విచ్చుకుని తీతకు సిద్ధమైన కాయల నుండి పత్తిని వెంటనే తీయాలి. తయారైన పచ్చి, ఎండు మిర్చిని కోసి, వర్షాలకు కాయలు తడవకుండా, తడిసి బూజుపట్టకుండా కాపాడుకోవాలి. వర్షాలు తగ్గిన తర్వాత తెగుళ్లు సోకకుండా బైటాక్స్/ మ్యాంకోజెబ్డైంచింగ్ చేయాలి. పొటాషియం నైట్రేట్‌ను పిచికారీ లేదా యూరియా పొటాషియంను మొక్కల మొదల్లో పిచికారీ చేయాలి.

ప్రభుత్వ భవనాల నిర్మాణంలో పురోగతి శూన్యం

డిఆర్‌సి సమావేశం నిర్వహించారు. అప్పటికి 141 గ్రామ సచివాలయాలు, 67 ఆర్‌బికేలు, 45 క్లీనిక్‌ల నిర్మాణాలు పూర్తయ్యాయి. అంటే దాదాపు 18 నెలల్లో కేవలం 11 గ్రామ సచివాలయాలు, 9 ఆర్‌బికెలు, 93 క్లినిక్‌ల నిర్మాణాలు అదనంగా చేపట్టారు. నిర్మాణాలకు సంబంధించి బిల్లులు మంజూరు కావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో గుత్తేదారులు ఆలస్యం చేస్తున్నట్లు చెబుతున్నారు. దీనికి తోడు సిమెంట్, ఇసుక, స్టీల్, ఇతర మెటీరియల్ సకాలంలో అందకపోవడం కూడా సమస్యగా మారింది.

సిబ్బందికి సూచనలిస్తున్న తహసీల్దార్ నాగభూషణ

వెంట్రప్రగడ ఆర్‌బికెలో తనిఖీ

ప్రజాశక్తి పెదపారుపూడి : మండలపరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ వి. నాగభూషణం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతులు త్వరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్ బాబు చల్లపల్లిలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆలయ పెద్దలు ఆయనను సత్కరించారు. ఇటీవల మృతి చెందిన ప్రముఖ ట్యూషన్ సెంటర్ నిర్వాహకులు రాయపాటి పార్థసారథి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీకి చెందిన విశ్రాంత గ్రంథాలయ అధికారి వీ.విశ్వేశ్వరరావు ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకోగా ఆయనను పరామర్శించారు. విశ్వేశ్వరరావు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చల్లపల్లి మునసబు బజారుకు చెందిన ప్రముఖులు ఆకుల వెంకయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నానీ), ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, పాగోలు మాజీ సర్పంచ్ పైడిపాముల వెంకటేశ్వరరావు ఉన్నారు.

కంకిపాడులో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ'

ప్రజాశక్తి-కంకిపాడు : తెలుగుదేశం -జనసేన పార్టీల ఆద్వర్యంలో బాబు స్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం కంకిపాడు 176వ బూత్‌లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ తో పాటు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజ, షేక్ బాజీ , తెలుగుదేశం నాయకులు కొండా నాగేశ్వరరావు, అన్నవరపు శివపార్వతి పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : ఉమ్మడి కష్ణాజిల్లా ఫెన్సింగ్ సంఘం ఆధ్వర్యంలో ఫెన్సింగ్ జట్ల ఎంపిక ఈ నెల 3 వ తేదీ ఆదివారం 3 గంటలకు గన్నవరం శ్రీ మల్లిఖార్జున హై స్కూలులో నందు జరుగుతుందని నిర్వాహకులు నాగరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సబ్ జూనియర్ అండర్ -14 విభాగమునకు 01-01-2010 తరువాత పుట్టిన వారు, క్యాడట్ విభాగంలో (అండర్ -17) 01-01-2007 నుండి 30-11-2010 మధ్యలో పుట్టిన వారు మాత్రమే అర్హులని ఆయన తెలిపారు. ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఐడి కార్డు కల్గిన వారు అర్హులని, దాని జిరాక్స్ కాపీ తో పాటు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ కాపీ మరియు వారి వ్యక్తిగత ఫెన్సింగ్ ఎక్విప్మెంట్ తో హాజరు కావాలని సతీష్ బాబు తెలిపారు. ఎంపికయినా జిల్లా జట్లు ఈ నెల 8నుండి 10 వరకు విజయనగరం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ లో జరుగబోయే 10వ ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ అండర్ -14 బాలబాలికలు మరియు 9వ ఏ పి ఇంటర్ డిస్టిక్ కాడేట్ అండర్-17 బాలబాలికల ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు పంపిస్తామన్నారు. మరిన్ని వివరాలకు నాగరాజు 9490798909 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

అసైన్డ్ భూములకు పట్టాలు అందజేత

ప్రజాశక్తి -మొవ్వ : మొవ్వ మండలంలో 20 సంవత్సరాలకు పూర్వం నుంచి అసైన్మెంట్ భూములను సాగు చేసుకుంటున్న 50 మంది రైతులకు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలా అనిల్ కుమార్ పట్టాలు అందజేశారు. వీరి పేర్లను ఎస్.ఈ.సి 22 ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు తహసిల్దార్ వీరాంజనేయ ప్రసాద్ పేర్కొన్నారు. దశాబ్దాల కాలం నుంచి సాగు చేసుకుంటున్న రైతులు పెదముత్తేవిలో17 మందికి, పెడసనగల్లులో 9 మందికి, నిడుమోలలో ఆరుగురికి, అయ్యంకిలో నలుగురికి, అవురుపూడి, చినముత్తేవిలో ఇద్దరు చొప్పున లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ ప్రసంగిస్తూ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధిని వెల్లడించారు. పెదముత్తేవి దళితవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాకర్ల శివకుమార్, ఎంపీటీసీ ఉప్పలపాటిజ్యోతి, వీఆర్వోలు పాల్గొన్నారు.

పట్టాలు అందిస్తున్న ఎంఎల్‌ఎ కైలే అనిల్‌కుమార్

ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన తన ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గహ నిర్మాణం, ధాన్యం సేకరణ ప్రగతిపై క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్య సేకరణ విషయంలో గతేడాది అనుభవాన్ని దష్టిలో పెట్టుకుని మరింత పటిష్టమైన విధానంతో సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. మొవ్వ, పామర్రు, నందివాడ తదితర మండలాల్లో వరి కోతలు పూర్తికాబడి రైతులు ధాన్యాన్ని రోడ్డు పక్కన ఆరబెట్టుకుంటున్నారని తెలిపారు. పండించిన ధాన్యం రైస్ మిల్లులకు చేర్చేందుకు జిల్లాలో మూడు డివిజన్లలో 748 జిపిఎస్ అమర్చిన వాహనాలు సిద్ధం చేశామని ఇందులో 472 వాహనాలు దాన్య సేకరణ పనుల్లో నిమగ్నమయ్యాయన్నారు. ధాన్యం వాహనం రైస్ మిల్లుకు చేరుకున్న 6 గంటల్లోపు ఆ మొత్తాన్ని అన్లోడ్ చేసి తేమశాతం లెక్కించాలన్నారు. రైతుల వద్ద నుంచి అన్‌లోడింగ్ చార్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లర్లు వసూలు చేయకుండా కస్టోడియన్ అధికారి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దష్ట్యా 2024 నాటికి ఇళ్ళ పూర్తి చేసేందుకు రూపొందించిన 4 దశల కార్యాచరణ ప్రణాళిక అమలు దిశగా అడుగులు వేయాలని గహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు , క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' క్రీడలకు ఏర్పాట్లు

క్రీడలకు గ్రౌండ్‌ను చదును చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల లో ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరానికి క్రీడా ప్రాంగాణాన్ని సిద్ధం చేస్తున్నట్లు గన్నవరం నియోజకవర్గం క్రీడా సమన్వయకర్త రాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ కొనసాగుతుందని 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క యువతి యువకులు తమకు ఇష్టమొచ్చిన కబడ్డీ ఖో ఖో వాలీబాల్ బాల్ షటిల్, క్రికెట్ క్రీడలో సత్తా సాటి విలువైన ట్రోఫీ లు నగదు బహుమతులు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ఆసక్తి ఉండి సరైన అవగాహన లేదని భావించే వారు వెంటనే 9490798909ఫోన్ నంబరు కి ఫోన్ చేయండి మరుక్షణం మీ రిజిస్ట్రేషన్ అయిపోతుందని తెలిపారు.బాలికల ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలు గీత పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి : టిడిపి

ప్రజాశక్తి-కంకిపాడు : రైతుల సమస్యలు పరిష్కరించాలని పెనమలూరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. కంకిపాడు మండలంలోని కోలవెన్ను గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద రైతులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రంలో అధికారులతో మాట్లాడారు. ధాన్యం రవాణా చేసే వాహనాలకు జి.పి.ఎస్ సమస్యతో ఎక్కువ వాహనాలు లేనందు వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కువ వాహనాలు కేటాయించాలన్నారు. అలాగే అధికారులు వారం రోజులుగా ఉన్న ధాన్యాన్ని వదిలిపెట్టి రెండు రోజులు క్రితం కోసిన దాన్యాల్ని రవాణా చేయిస్తున్నారని, ఇలాంటి పక్షపాతవైఖరి విడనా డాలన్నారు. తుఫాన్ వల్ల కలిగే

ఇబ్బందులను గమనించి ప్రభుత్వం నిబంధనలను సడలించి రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు.

నాగేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : అడ్డాడ దుర్గా నాగేశ్వరరావు జీవితం ఆదర్శనీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు అన్నారు ప్రజానాట్యమండలి కళాకారులు, భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు అడ్డాడ దుర్గా నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి వక్కలగడ్డలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడ్డాడ ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేసినఆయన రచయితగా, కళాకారునిగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా, ప్రజా నాట్యమండలి కళాకారుడిగా విశేష గుర్తింపు పొందారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో క్రియాశీలకంగా పనిచేసి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసేవా రన్నారు. కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ప్రతి ఉద్యమంలోనూ ముందుండి నడిచేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ పాల్గొన్నారు.

హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత

ప్రజాశక్తి-కోడూరు : బంగాళాఖాతంలో ఏర్ప డిన అల్పపీడనం తుఫా నుగా మారడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు హంసల దీవి బీచ్ ఎంట్రన్స్ గేట్లు మూసి వేస్తున్నట్లు మెరైన్ సిఐ వల్లభనేని పవన్ కిషోర్ తెలిపారు. శనివారం ఉదయం నుంచి గేట్లు మూసి వేసినట్లు కావున సుదూర ప్రాంతాల నుంచి వచ్చు భక్తులు, యాత్రికులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. వాతావరణం మారడంతో కోడూరు మండల ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని, తుఫాను వల్ల ఏవైనా ఇబ్బంది కలిగే ఆస్కారం ఉంటే తక్షణమే మీ గ్రామంలో ఉన్న వీఆర్వో, వీఆర్‌ఏ వాలంటీర్లను సంప్రదించి సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని కోడూరు మండలం తాసిల్దార్ ఎస్కే లతీఫ్ పాషా శనివారం సముద్ర తీర ప్రాంత గ్రామాలను పర్యటించి గ్రామస్తులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బెరాకా మినిస్ట్రీస్ రూ. లక్ష వితరణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా యూనివర్సిటీలో నిర్విహించిన కష్ణ తరంగ్ యువజన మహెూత్సవం కు బెరాకా మినిస్ట్రీస్ లక్ష రూపాయల ను ఉపకులపతి ఆచార్య జి జ్ఞాన మణి కి పోర్ట్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం దయాసాగర్, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ సెక్రెటరీ కె రాజ కుమార్ చేతుల మీదుగా రిజిస్ట్రార్ బ్రహ్మాచారి ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెరాకా మినిస్ట్రీస్ అధ్యక్షులు కిరణ్ పాల్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిసెట్టి డానియల్ పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్య పరిష్కరించకపోవడం శోచనీయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండలం ఈదురుమండి పంచాయతీ పరిధిలోని జింకపాలెం గ్రామ మత్స్యకారుల వత్తిపరమైన సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు విమర్శించారు. శనివారం ఆయన మత్స్యకార భవనం వద్ద విలేకరులతో మాట్లాడుతూ సముద్రపు కాలువలలో తీర ప్రాంత మత్స్యకార గ్రామ పెద్దలు చే నిర్ణయించబడిన హద్దులు ఒప్పందాలకు విరుద్ధంగా నాచుకుంట గ్రామంలోని కొందరు మత్స్యకారులు జింకపాలెం గ్రామానికి చెందిన నాలి కాలువలో చట్ట విరుద్ధంగా పీతలు వేట చేయడం అన్యాయం అన్నారు. ఈ విషయాన్ని జింకపాలెం గ్రామం మత్స్యకారులు ప్రభుత్వ అధికారుల దష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాకపోవడం శోచనీయమన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పేదల సంక్షేమం కోసం రోటరీ కృషి చేస్తుందని రోటరీ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని మర్రివాడలో రోటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నాగ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రవికుమార్, స్థానిక సభ్యులు యార్లగడ్డ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ఉద్యమాలకు దిక్సూచి

మతోన్మాద, కార్పొరేటీకరణ విధానాలతో పాటు కార్మిక, కర్షక హక్కులను హరించి వేస్తున్న కేంద్రంలోని బిజెపిని గద్దెదించడమే లక్ష్యంగా గత నెల 27, 28 రెండు రోజుల పాటు విజయవంతంగా జరిగిన రాష్ట్రవ్యాప్త కార్మిక, కర్షక ఐక్య మహాధర్నా భవిష్యత్తు ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచింది. విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో 42 రైతు సంఘాలు, 11 ట్రేడ్ యూనియన్లు, వాటి అనుబంధ సంఘాల సంయుక్తంగా నిర్వహించిన మహాధర్నాకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వేలాది మంది కార్మిక, కర్షకులు హాజరయ్యారు. మహాధర్నాకు మేధావులు, మధ్యతరగతి ఉద్యోగులు, లారీ ఓనర్స్ అసోసియేషన్, ఉపాధ్యాయ సంఘాలు, లాయర్స్ సంఘాలు తదితర 25 నుంచి 30 సంస్థలకు సంబంధించిన నేతలు హాజరై మహాధర్నాలో మాట్లాడి వారి సంఘీభావాన్ని తెలిపారు. మోడీని గద్దె దించాలని, మోడీని బలపరుస్తున్న రాజకీయపక్షాలను కూడా ఓడించాలని, కార్మిక, కర్షక ఐక్యత వర్ధిల్లాలని, కేంద్రంలోని మోడీ అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలు, కార్మిక హక్కులను హరించే విధానాలను గ్రామాల స్థాయిలో అటు రైతుల్లో, ఇటు కార్మికవర్గంలో విస్తృతంగా ప్రచారాన్ని తీసుకెళ్లాలని కోరుతూ మహాధర్నా సందర్భంగా చేసిన 37 తీర్మానాలను దశల వారీగా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా ఈ నెల 5వ తేదీన మండల కేంద్రాల్లో కరువుపై ధర్నాలు, అలాగే 8వ తేదీన జెఏసి ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్‌వాడీల సమస్యలపై నిరసన కార్యక్రమానికి కార్మిక, కర్షకులు సంపూర్ణ మద్దతునివ్వాలని నిర్ణయించారు. రంగాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆయా సమస్యలపై గ్రామీణ ప్రాంతాల్లో రానున్న కాలంలో పలు ఆందోళనలు, పోరాటాలను ఉధృతం చేయాలని కూడా మహాధర్నా పిలుపునిచ్చింది. మోడీ తీసుకొచ్చిన వ్యవసాయ నల్లచట్టాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా రైతులు ఢిల్లీలో ఏడాది పాటు చేసిన చారిత్రక ఉద్యమ ఘట్టాలపై తీసిన సినిమాను గత నెల 27న మహాధర్నా వేదికపై ఆరగంట పాటు ప్రదర్శించడం, అలాగే సుదీర్ఘకాలంగా జరుగుతున్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ఉద్యమాన్ని వివరిస్తూ తీసిన షార్ట్ ఫిలిమ్‌ను ప్రదర్శించడం ప్రతి ఒక్కరిలో ఉద్యమస్ఫూర్తి రేకెత్తించినట్లయింది. ప్రజానాట్యమండలి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, కళాకారుల సంఘాలు మొత్తం 20 దళాలకు పైగా సుమారు 200 మంది కళాకారులు రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసి మోడీ విధానాలపై ధూమ్...ధామ్ నిర్వహించారు. ఆట-పాట, కోలాటం, డప్పులు, నృత్యాలు తదితర పలు కళారూపాలను ప్రదర్శించారు. రెండు రోజుల పాటు జరిగిన మహాధర్నా తొలి నుంచి చివరి వరకు అదే ఉత్సాహంతో జరిగింది.

వీక్షణం

- వి.హెచ్.రాజు

ధర్నాకు హాజరైన కార్మిక, కర్షకులు (ఫైల్ ఫోటో)

టిటి పోటీల్లో సింగిల్స్ విజేతలు మనవ్, శ్రీజ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో సింగిల్స్ పురుషుల విభాగంలో మనవ్, మహతిళల విభాగంలో శ్రీజ టైటిల్స్‌ను కైవశం చేసుకున్నారు. నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం నందు జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ మహిళలు, పురుషుల సింగిల్స్ ఫైనల్స్ జరిగాయి. పురుషుల విభాగంలో మనవ్ టక్కర్ జి.సత్యన్ (పిఎస్‌పిబి)పై విజయం సాధించి సింగిల్స్ టైటిల్‌ను సాధించాడు. సెమి ఫైనల్స్‌లో మనవ్ టక్కర్ ఆంటోని అమల్‌రజ్ (పిఎస్‌పిబి)పై విజయం సాధించగా, జి.సత్యన్ సౌరవ్ సాహాపై విజయం సాధించి ఫైనల్స్‌కు ప్రవేశించారు. మహిళల విభాగంలో శ్రీజ ఆకుల ఆర్చన కామత్ (పిఎస్‌పిబి)పై విజయం సాధించి టైటిల్‌ను సాధించింది .సెమి ఫైనల్స్‌లో శ్రీజ ఆకుల సుతిర్థ ముఖర్జీ (ఆర్‌ఎస్‌పిబి)పై విజయం సాధించి ఫైనల్స్‌కు చేరకుంది. మరో సెమి ఫైనల్‌లో ఆర్చన కామత్ ఎ.ముఖర్జీపై విజయం సాధించి ఫైనల్స్‌కు అర్హత సాధించారు. సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పి.విశ్వనాథ్, టేబుల్ టెన్నిస్ కోచ్ బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం కూడలి దాములూరులో నూతనంగా నిర్మించనున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నిర్మాణానికి శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్ శనివారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం కూడలి సంగమేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ జడ్పిటిసి గాదెల వెంకటేశ్వరరావు (బాబు) ఎమ్మెల్సీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దాములూరు సర్పంచ్ గాదెల రామారావు తదితరులు పాల్గొన్నారు.

అమ్రితసాయిలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల సమీపంలోని అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమాలను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదటి సంవత్సరం నుంచే మంచి ప్రణాళికతో పాటు లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని, దానికి అనుగుణంగా నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 196 మంది ఉద్యోగాలు సాధించటంతో పాటు 12 లక్షల అత్యధిక వార్షిక వేతనంతో సత్తా చాటారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకుని ఇండస్ట్రీ అవసరాలకు తగినట్లుగా సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ అగ్రస్థానంలో ఉందని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపాలని రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్తా) అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ 81వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం గుణదల ఇఎస్ఐ హాస్పటల్ రోడ్డులోని పింగళి వెంకయ్య ప్లాటినం జూబిలీ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు రోటరీ విజయవాడ మూడు వేల మందికి ఉచితంగా కుట్టు మిషన్లు అందించినట్లు తెలిపారు. అలాగే 40 వసతి గృహాలకు ఉచితంగా బాలికలకు పరుపులు అందించినట్లు తెలిపారు. మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించి 21వేల మందికి ఉచిత పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షులు డాక్టర్ కంచర్ల రవికుమార్ మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రోటరీ ఫౌండేషన్‌కు సేవలందించడానికి 12.75 లక్షలు, పోలియో నిర్మూలనకు 5 లక్షలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టుమిషన్లు, స్కాలర్‌షిప్‌లు, సైకిళ్లు, అనాథ ఆశ్రమాలకు బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కరిణజ చంటిరాజు, సెక్రటరీ రాము, కోశాధికారి రామ్‌గోపాలరావు, అసిస్టెంట్ గవర్నర్ పింగళి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్‌బ్రేకర్ ఏర్పాటు చేయరూ..!

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్ శ్రీ నగరాల మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం రోడ్డు నుండి మిల్క్ ప్రాజెక్ట్ వైపుకు వెళ్ల మార్గంలోని కుండల మార్కెట్ సమీపంలో రబ్బర్‌తో నిర్మించిన స్పీడ్ బ్రేకర్ శిధిలమైపోయింది. దీంతో అటుగా ఆటోలు, కార్లు అతి వేగంగా ప్రయాణిస్తుండటంతో ద్విచక్ర వాహనదారులు, సైక్లిస్టులు పడిపోయి గాయలపాలు అవుతున్నామని వాపోతున్నారు. నగరపాలక సంస్థ నిర్మించిన రబ్బర్ స్పీడ్ బ్రేకర్‌లు వాహనాల రాకపోకలకు తునాతునకలై పోతున్నాయి. దీంతో రబ్బర్ ఊడిపోయి మూన్నాళ్ళ ముచ్చటగా తయారవుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. స్పీకడ్ బ్రేకర్ పోవటం వల్ల రోడ్డు దాటాలంటే వృద్ధులు, మహిళలు, చిన్నారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. పశ్చిమ నియోజకవర్గంలో వేలాది ఖర్చుచేసి చాలాచోట్ల రబ్బర్ లాంటి స్పీడ్ బ్రేకర్లు ఎందుకూ పనికి రాకుండా స్పీడ్ బ్రేకర్లు పాడై పోతున్నాయని చెబుతున్నారు. పూర్వం వేసిన విధంగా స్పీడ్ బ్రేకర్లు వేయాలని, నిత్యం రద్దీగా ఉండే చిట్టినగర్‌లో ప్రమాదాలను నివారించాలని వావాహనదారులు కోరుతున్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నందిగామ: ఈ నెల 5వ తేదీన నందిగామలో సాధికారిక బస్సు యాత్ర జరుగుతుందని ఉమ్మడి కృష్ణాజిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తెలిపారు. నందిగామ వైసిపి కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇప్పటికే అనివార్య కారణాల వల్లన ఈ బస్సు యాత్ర రెండు సార్లు వాయిదా పడినట్లు తెలిపారు. అలాగే సాధికారిక బస్సు యాత్రను దిగ్విజయం చేయాలని నాయకులకు సూచించారు. ఈ బస్సు యాత్రకు రూట్ మ్యాప్‌ను సైతం సిద్ధమైనట్లు తెలిపారు.

కరువు జిల్లాగా ప్రకటించాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ: ఎన్టీఆర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం కో కన్వీనర్ చుండూరు సుబ్బారావు డిమాండ్ చేశారు. కమ్మవారిపాలెం, రాఘవాపురం, రామిరెడ్డిపల్లి ఆయా గ్రామాల రైతులతో కలిసి ఎన్టీఆర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని గ్రామ సచివాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. పంటల భీమా పథకం అమలు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్ట చామంతి, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, జంపాని సుబ్బారావు, బి రవి నరసింహారావు, గోపి ఏలూరు వెంకటరమణ పాల్గొన్నారు.

నేడు 'డయాబ్ ఎండో కాన్' సదస్సు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: మధుమేహం, ఎండోక్రైనాలజీ విభాగాలకు సంబంధించిన వివిధ అంశాలను సమగ్రంగా విశ్లేషించేందుకు డయాబ్ ఎండో కాన్ 2023 సదస్సు నిర్వహిస్తున్నట్లు యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్, ప్రఖ్యాత డయాబెటాలజిస్ట్ డాక్టర్ యలమంచి సదాశివరావు తెలిపారు. సదస్సు వివరాలను తెలియజేసేందుకు సూర్యారావుపేటలోని ఆరిజన్ ఎండోక్రైన్ సెంటర్‌లో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత డయాబ్ ఎండో కాన్ 2023 పోస్టర్లను ఐఎంఏ విజయవాడ అధ్యక్షుడు డాక్టర్ చలసాని ప్రమోద్, సెక్రటరీ డాక్టర్ అక్కినేని శివరామ్ తదితరులతో కలిసి సదాశివరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని, ఆదివారం నగరంలోని నోవోటెల్ హోటల్లో సదస్సు జరుగుతుందని తెలిపారు. డయాబెటిస్, ఎండోక్రైనాలజీ విభాగాలకు సంబంధించి నిర్వహిస్తున్న ఈ అత్యున్నత స్థాయి వైద్య సదస్సుకు 25 మంది జాతీయ స్థాయి వైద్య నిపుణులు హాజరవుతున్నారని, దాదాపు 500 మంది వైద్య నిపుణులు పాల్గొంటారని తెలిపారు. సదస్సులో ఆధునిక చికిత్సా విధానాలు, నవీన ఔషధాల గురించి ఈ సదస్సులో చర్చిస్తామని చెప్పారు. సదస్సులో భాగంగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పి.వి.రావుకు గోల్డ్ మెడల్ ప్రదానం చేయనున్నట్లు ప్రకటించారు. మధుమేహం, ఎండోక్రైనాలజీలకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ఆధునిక చికిత్సా విధానాలను ప్రజలందరికీ అందుబాటులో తీసుకురావడమే లక్ష్యంగా సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో వైడీఆర్ఎఫ్ ట్రస్టీ డాక్టర్ యలమంచి హిమన, సెక్రటరీ డాక్టర్ వై.ఐశ్వర్య, జాయింట్ సెక్రటరీ డాక్టర్ వై.అమూల్య పాల్గొన్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న డాక్టర్ యలమంచి సదాశివరావు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.